కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 06, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# విజ్ఞాన శిఖరం

## విజయ ఇంజనీరింగ్ కాలేజీ

- జేఎన్టీయూహెచ్ పరిధిలో అత్యధిక ర్యాంకులు సాధిస్తున్న దిగ్గజ విద్యాసంస్థ
- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చక్కని చిరునామ
- తాజాగా ఒకే సారి మూడు వేల మందికి ప్లేస్ మెంట్స్ కల్పించిన కళాశాల
- పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ సారధ్యంలో తిరుగులేని ప్రస్థానం..

ఖమ్మం, జూలై 05 -కెరటం న్యూస్

'విజ్ఞానం తోనే వికసించు జగత్తు.. నాణ్యమైన చదువే దానికి తొలి మెట్టు.. అమ్మ ఒడిలాంటి స్వచ్ఛమైన ప్రేమను పంచే విజ్ఞాన శిఖరం విజయ ఇంజనీరింగ్ కాలేజి.. సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం ఇక్కడే.. భావిభారత ఉత్తమ పౌరులను తయారు చేసే కర్మాగారం.. దేశ విదేశాల్లో వెలుగొందుతున్న విజయ కాలేజీ మేధో సంపత్తి.. విద్యార్థుల్లోని ప్రతిభకు సానబెట్టి.. ప్రపంచ అవనికపై విజ్ఞాన కాంతులు విరజిమ్ముతున్న కాంతి పుంజం విజయకాలేజీ. ప్రముఖ విద్యావేత్త, నిగర్వి, అజాతశత్రువు, చదువుల సాగులో విజ్ఞాన పూలు పూయిస్తున్న పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ స్థాపించిన శ్రీ కవితా విద్యాసంస్థల్లో ఒకట్కైన విజయ ఇంజనీరింగ్ కాలేజి. ఖమ్మం కేంద్రంగా దిగ్విజయం గా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రతిష్టాత్మకమైన జేఎన్టీయూహెచ్‌లో ప్రతీ ఏడాదీ మొదటి, రెండు ర్యాంకులను ఒడిసి పడుతూ యావత్ తెలంగాణ, ఏపీల్లో తనద్కైన జైత్రయాత్ర కొనసాగిస్తోంది. మిగతా 2లో..





# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

- జిల్లాలో డెంగ్యూ నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ముందస్తు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, జూలై 5: వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు ప్రధానమని, తదనుగుణంగా జిల్లాలో డెంగ్యూ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం టిటిడిసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, శాఖ, అనుబంధ శాఖల అధికారులతో డెంగ్యూ మిగతా 2లో..

# క్రీడలు ఐకమత్యం పెంపొందిస్తాయి

- పీడియాట్రిక్ వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్
- ఖమ్మంలో అట్టహాసంగా ప్రారంభమైన రెండు రాష్ట్రాల క్రికెట్ పోటీలు

2లో





# విజ్ఞాన శిఖరం



(మొదటిపేజీ తరువాయి..)

**విజ్ఞాన శిఖరం విజయ ఇంజనీరింగ్ కాలేజీ..:** విజయ ఇంజనీరింగ్ కాలేజీ ప్రస్థానాన్ని ఒక సారి గమనిస్తే దేశ విదేశాల్లో ఎల్లల్లేకుండా ప్రపంచ మంతా తమ విద్యార్థులను ఉత్తమ ఉద్యోగులుగా సాంకేతిక ప్రపంచానికి సరికొత్త పరిచయం చేస్తున్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజీలో సీఎస్ఈ, సీఎస్ఈ(ఏఐఎంఎల్), సీఎస్ఈ (డీఎస్), ఈసీఈ, ఈఈఈ, ఎంబీఏ(పీజీ) లాంటి అత్యుత్తమ కోర్సులు అందిస్తూ యావత్ జేఎన్‌టీయూలో తిరుగులేని ర్యాంకులు సాధిస్తూ విద్యార్థుల కలల సౌధంలా తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది.

**ఒకే సారి మూడు వేల మందికి ప్లేస్ మెంట్స్‌తో రికార్డు..:** ఇటీవల 2023 ఫిబ్రవరి నెలలో విజయ ఇంజనీరింగ్ కాలేజీ జేఎన్‌టీయూ, వివిధ ఐటీ, సేవా, మార్కెటింగ్, తదితర దిగ్గజ కంపెనీల సౌజన్యంతో తమ కాలేజీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించి ప్రభంజనం సృష్టించింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఒకే సారి మూడు వేల మందికి పైగా ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మా, సేవా విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు కల్పించి తన సత్తా చూపి న విద్యాసంస్థగా కీర్తి గడిరచింది. అంతకు ముందు కూడా అనేక సందర్భాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో వేలాది మంది తమ విద్యార్థులకు అత్యుత్తమ ప్యాకేజీలతో ఉపాధి బాటకు రాచబాట నిర్మించిన విజయ ఇంజనీరింగ్ కాలేజీకి సర్వత్రా అభినందనలు అందుతున్నాయి. పండుగ వాతావరణంలో నిర్వహించిన జాబ్ మేళాకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు విద్యావేత్తలు, జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు, ప్రముఖ ఐటీ కంపెనీల సీఈఓలు, తదితరులు హాజరై జాబ్ మేళాను దిగ్విజయం చేశారు. రెండు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిగా విద్యార్థులు తరలివచ్చి తమ ప్రతిభకు తగిన ఉపాధిని ఎంచుకున్నారు.

**జేఎన్‌టీయూహెచ్‌లో అత్యధిక ర్యాంకుల పంట పండిస్తున్న దిగ్గజ సంస్థ..:** గడిచిన 2020%--%21విద్యాసంవత్సరం నుండి జేఎన్‌టీయూహెచ్ పరిధిలో నిర్వహించిన ఫైనల్ పరీక్షల్లో విజయ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు టాపర్స్‌గా నిలుస్తూ కాలేజీ ప్రతిష్టను ఇనుమడిరప చేస్తున్నారు. 2020%--%21 విద్యాసంవత్సరంలో జేఎన్‌టీయూహెచ్ టాపర్‌గా కే.సంధ్య 94శాతం మార్కులు సాధించింది. డి.శ్రీలేఖ 91శాతం మార్కులు సాధించి యూనివర్సిటీ పరిధిలో రెండో ర్యాంకు సాధించింది.2021%--%22 విద్యాసంవత్సరానికి గాను సీహెచ్ కృష్ణవేణి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచింది. 2022%--%23 విద్యాసంత్సరానికి గాను ఎం.శాంతి 94శాతం మార్కులతో జేఎన్‌టీయూహెచ్ టాపర్‌గా నిలిచింది. వై.శ్రీవాణి 93శాతం మార్కులతో యూనివర్సిటీ రెండో ర్యాంకు సాధించింది. 2023%-24 విద్యాసంసత్సరానికి గాను మర్రి దివ్య 94.5శాతం మార్కులతో జేఎన్‌టీయూహెచ్ పరిధిలో యూనవర్సిటీ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. డి.మహేందర్ 91శాతం మార్కులతో అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. జేఎన్‌టీయూహెచ్ పరిధిలో ఇటీవల జరిగిన వ్యాసరచనతో పాటు వివిధ విభాగాల్లో పోటీల్లో విజయకాలేజీ విద్యార్థులకే అత్యధిక ప్రతిభా పురస్కారాలు దక్కాయి.

**డాక్టరేట్ డిగ్రీ కలిగిన అధ్యాపక బృందం..:** విద్యారంగంలో అపార అనుభవం, అంకితభావం, అసాధారణ పరిపాలనాదక్షత గల పారుపల్లి ఉషాకిరణ్ కుమార్‌చే 2007 సంవత్సరంలో స్థాపించబడి, పారుపల్లి విజయలక్ష్మి దార్శనిక నిర్వహణలో దశాబ్దకాలం పైబడి వినూత్న విధానాలతో విజయపథంలో పరుగులు పెడుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏకైక ఇంజనీరింగ్ కళాశాల. ఖమ్మం పట్టణానికి అతి సమీపంలో 18 ఎకరాల సువిశాల ప్రాంగణంలో డిజిటల్ తరగతి గదులు, అత్యాధునిక సాంకేతికత, ఆధునాతనపరికరాలు లేటెస్ట్ టెక్నాలజీ తో కూడిన ప్రయోగశాలలు, ప్రతి విభాగంలో డాక్టరేట్ డిగ్రీ కలిగి అపారమైన అనుభవం, అంకితభావం, కలిగిన అధ్యాపక బృందం చే విద్యా బోధనను అందిస్తూ, విద్యార్థులలో పరిశోధన, సృజనాత్మకత, స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దటానికి వీ హబ్ అనే ఇంక్యుబేషన్ సెంటర్ మొదటిసారిగా ఖమ్మంలో ఏ కళాశాలలో లేని విధంగా ఏర్పాటు చేసి, తద్వారా విద్యార్థులు స్టార్ట్ అప్స్ మరియు ఎంటర్‌పెన్యూర్‌గా తయారు కావడానికి దోహదపడుతుంది.

**విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిరునామ ఇక్కడే..: పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్ (ఛైర్మన్, శ్రీకవిత గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్)**

**ఉన్నతమైన ఆశయంతో 1991లో విద్యాసంస్థలను ప్రారంభించాం. ఇప్పటికే ఎన్నో మైలు రాళ్లను అధిగమించాం. విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు విద్యార్థుల్లోని ప్రతిభకు సానబెట్టి.. ప్రపంచ అవనికపై విజ్ఞాన కాంతులు విరజిమ్ముతున్న కాంతి పుంజంలా మరిన్ని విజయాలు సాధించేందుకు కృషిచేస్తాం.**



**అత్యుత్తమ పౌరులను రూపొందించే కర్మాగారం: విజయలక్ష్మి (వైస్ ఛైర్మన్, విజయ ఇంజనీరింగ్ కాలేజీ)**

**తెలంగాణ రాష్ట్రానికే మణిహారంలా విజయ ఇంజనీరింగ్ కాలేజీ తన జైత్ర యాత్రను దిగ్విజయంగా కొనసాగిస్తోంది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, వారి బంగారు భవిష్యత్తుకు వేదికగా కాలేజీ కృషి చేస్తోంది. ఇటీవల జరిగిన మెగా జాబ్ మేళాకు అపూర్వమైన స్పందన లభించింది. విద్యార్థులు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా ప్లేస్‌మెంట్ సాధించారు. రాబోవు రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తాం.**

# క్రీడలు ఐకమత్యం పెంపొందిస్తాయి

- పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా.కూరపాటి ప్రదీప్ కుమార్
- ఖమ్మంలో అట్టహాసంగా ప్రారంభమైన రెండు రాష్ట్రాల క్రికెట్ పోటీలు





**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్**

క్రీడలు మనుషుల పట్ల ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయని ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు, తెలంగాణ రాష్ట్ర విమెన్ టీ 20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. ఖమ్మం స్తంభాద్రి పురోహిత సంఘ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన వనం కృష్ణవేణి, సీతారామశాస్త్రి, మహమ్మద్ మతిన్, ఓలేటి సాంబమూర్తి, శ్రీధర్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ నిజంగా ఈ రోజు చాలా శుభదినంగా క్రికెట్‌కి ఒక పండగ లాంటి వాతావరణాన్ని చూస్తున్నానని వేదాలు వల్లించే పురోహితులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసి క్రికెట్ ఆడటం చాలా విశేషమని దీనికి తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తానని డాక్టర్ కూరపాటి ప్రదీప్ తెలిపారు. వనం కృష్ణవేణి మాట్లాడుతూ వేద పండితులు అశేష జ్ఞానం కలిగిన పురోహిత వర్గం ఈరోజు క్రికెట్ ఆడటం చాలా అరుదైన విషయమని దీనిని ఇదేవిధంగా కొనసాగించి క్రీడలు పట్ల మక్కువ కొనసాగిం చాలని కోరారు. మరొక అతిథి సీతారామశాస్త్రి మాట్లాడుతూ మా సోదర వర్గం నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలకు మా మద్దతు పూర్తిగా ఉంటుందని దీనిని విజయవంతంగా నిర్వహిస్తున్న యువ బ్రాహ్మణ పురోహితులను కొనియాడా రు. రాష్ట్ర పురోహిత బ్రాహ్మణ సంఘ కార్యదర్శి శ్రీధర్ శర్మ మాట్లాడుతూ మా పురోహితులు నిత్యం కార్యక్రమాలతో కాల యాపన చేస్తూ బుధవారం ఆటవిడుపుగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యువ పురోహిత సంఘ సభ్యులను అభినందించారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ కూరపాటి ప్రదీప్ గారు జ్యోతి ప్రజ్వల చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు మొట్టమొదటిగా మోపిదేవి మరియు విజయవాడ జట్ల మధ్య పోటీలను డాక్టర్ కూరపాటి ప్రదీప్ ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణ కార్యదర్శులు సంతోష్ శర్మ సాయినాథ్ శర్మ ప్రశాంత్ శర్మ దిలీప్ శర్మ అనిరుద్ శర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలలో తెలుగు రాష్ట్రాల నుంచి 16 జట్లు పాల్గొన్నట్లుగా నిర్వహణ కార్యదర్శి సాయినాథ్ శర్మ సంతోష్ శర్మ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 10వ తేదీ వరకు సర్దార్ పటేల్ స్టేడియం నందు నిర్వహిస్తున్నట్లు వాహక సభ్యులు ప్రశాంత్ శర్మ దిలీప్ శర్మ అనిరుద్ శర్మ పేర్కొన్నారు. క్రీడాకారులందరికీ ఉచిత వసతి భోజన ఏర్పాట్లను ఏర్పాటు చేసినట్లుగా నిర్వహణ కార్యదర్శి సాయినాథ్ శర్మ సంతోషర్మలు తెలిపారు.



# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు



(మొదటిపేజీ తరువాయి..)

నియంత్రణ ముందస్తు చర్యల సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. గతంలో నమోదైన కేసులపై సమీక్షించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గత రెండు మూడు సంవత్సరాలుగా కేసులు అధికంగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం 3919 నమూనాలు డెంగ్యూ పరీక్షలు చేపట్టగా, 18 పాజిటివ్ కేసులు వచ్చినట్లు ఆయన తెలిపారు. పల్లె, బస్తీ దవాఖానాల వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం చేపట్టి, డెంగ్యూ కేసులకు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, దీంతో ప్రధాన ఆస్పత్రిపై వత్తిడి తగ్గుతుందని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి, ఎంపిడిఓ లు మండల స్థాయిలో వర్క్ షాప్‌లు నిర్వహించి, ఎంపిపి, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలన్నారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు ఎక్కువగా చేపట్టాలని, గుర్తించిన పాజిటివ్ కేసులకు మెరుగైన వైద్యం అందించి, వ్యాప్తి చెందకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. జూలై మాసంలో 10 వేల పరీక్షలు చేపట్టేలా కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, డెంగ్యూ పట్ల చైతన్యం తేవాలన్నారు. ప్రధానంగా నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా డెంగ్యూను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో డ్రైడే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో కార్పొరేటర్లు, పంచాయతీ పరిధిలో సర్పంచులు, వార్డ్ మెంబర్ లను భాగస్వాములు చేసి ఇంటితోపాటు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్య పరచాలని కలెక్టర్ అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం డ్రైడే తప్పనిసరిగా చేపట్టాలని ఆయన అన్నారు. మంగళ, శుక్రవారాల్లో అర్బన్, రూరల్ ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, ఆదివారం ఇండ్ల వద్ద డ్రై డే చేపట్టేలా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో ఆశావర్కర్లు, మున్సిపాలిటీలలో మెప్మా ఆర్పి లు ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ ప్రాంతాలతో పాటు గ్రామాలలోని టైర్ల పంచర్ షాపులు, స్క్రాప్ దుకాణాల జాబితాను సిద్ధం చేసి, పరిశుభ్రత పాటించుటకు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, నిబంధనలు పాటించని షాపుల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా గ్రామాలలో నీటి నిల్వలను తొలగించాలని, నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్, గంబూషియ చేప పిల్లలను వదలాలని, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ పనులు ముమ్మరంగా జరగాలని, పారిశుద్ధ్య పనులు, మురుగు కాలువల పూడికతీత పనులు నిరంతరాయంగా కొనసాగాలని ఆయన తెలిపారు. నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు క్లోరినేషన్ చేయాలని, దీనికి లాగ్ బుక్ నిర్వహించాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారు వర్కర్లు, హాస్టల్ కుక్ లకు టైఫాయిడ్ పరీక్షలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.ఎంలు సమన్వయంతో సబ్ సెంటర్ల ద్వారా పారిశుధ్య ఆరోగ్య పరిరక్షణ చర్యలు పటిష్టంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని, పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రతిఒక్కరికి అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోఆర్డినేటర్ డా. రాజేంద్ర కుమార్ సింగ్ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, బోధకాలు నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ చే డ్రై డే, డెంగ్యూ నివారణ విషయమై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ విద్యాచందన, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం మునిసిపల్ సహాయ కమీషనర్ మల్లీశ్వరి, జిల్లా సర్వేలేన్స్ అధికారి డా. సైదులు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ లబ్ధి కోసమే పండితాపురంలో

# అవాంఛనీయ సంఘటనలు

- గాయపడిన పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా అండగా ఉంటాం..
- బిఆర్ఎస్ పార్టీ నేతలు పల్ల రాజేశ్వర్ రెడ్డి, తాతా మధుసూదన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: కాంగ్రెస్ పార్టీ గుండాల వికృతచేష్టలలో తీవ్రంగా గాయపడిన పండితాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించిన తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను వారు కోరారు. ఈ సందర్భంగా వారు బాధితులలో మాట్లాడుతూ జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అవాంఛనీయ సంఘటనకు ప్రధాన కారకులైన కాంగ్రెస్ పార్టీ గుండాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకమై గొడవలు, విధ్వంసాలు సృష్టించే ప్రయత్నం చేయడం విచారకరమని వారు తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ హనుమంతరావు గారు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై జిల్లా అధికారులకు వినతి









ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

టీహెచ్‌డబ్ల్యూఓస్ ఫోరమ్, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షే మ శాఖలలో నెలకొన్న సమస్యలపై ఆయా డిపార్ట్మెంట్ల జిల్లా అధికారులను, ట్రెజరీ డిపా ర్ట్మెంట్ డి.డిని కలిసి వినతి పత్రాలు సమర్పిం చడం జరిగింది. ముందుగా షెడ్యూల్డ్ కులము ల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కస్తాల. సత్యనారాయణ ని కలిసి,. ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వ బిల్డింగు ఉన్న దగ్గర వైట్ వాష్ మరియు కలర్స్ చేపించాలని, విద్యార్థుల నిష్పత్తికి సరిపడా నాలుగవ తరగతి సిబ్బందిని నియమించాలని, ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా కొత్త మెనూ రూపొందించాలని మరియు వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వీస్ సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి త్వరలోనే మీ సమస్యలని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

తర్వాత బీసీ సంక్షేమ శాఖ డీబీసీడీఓ జి.జ్యోతి ని కలిసి,... బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలలో నూతనంగా ప్రవేశపెట్టబడిన ఆన్లైన్,.సమస్యలు పరిష్కరించాలని, ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా కొత్త మెనూ రూపొందించాలని మరియు వసతి గృహాలలో మైనర్ రిపేర్స్ పై వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిపై వారు స్పందిస్తూ రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. తర్వాత ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పి..కృష్ణ నాయక్ ని కలిసి,... ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో టెండర్ ద్వారా సరుకులన్నీ అందజేయాలని, విద్యార్థుల నిష్పత్తికి సరిపడా క్లాస్ ఫోర్ సిబ్బందిని నియమించాలని, కొత్త మెనూ రూపొందించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిపై వారు స్పందిస్తూ, ఐటీడీఓ పిఓ, భద్రాచలం కి అన్ని వివరాలతో లేఖ పంపి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

అటుపిమ్మట ఖజానా శాఖ ఉపసంచాలకులు వి.సత్యనారాయణ ని కలిసి ఇటీవల ట్రెజరీ డిపార్ట్మెంట్ వారిచ్చిన మెమోపై చర్చించటం జరిగింది. ఈ యొక్క మెమో ఫలితంగా వసతి గృహాలలో చదివే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు వారికి అందజేయడంలో చాలా ఇబ్బందులు అవుతున్నాయని, ఎస్టీఓ లలో బిల్స్ రిజెక్ట్ చేస్తున్నారని వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. దానిపై వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అధికారులకు ఈ యొక్క సమస్యను వివరించి సానుకూలంగా అతి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీహెచ్ డబ్ల్యూఓస్ ఫోరమ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, సీనియర్ హెచ్ డబ్ల్యూ ఓ యూ.భారతి దేవి, కోశాధికారి కే.తిరుపతిరావు, ఉపాధ్యక్షులు కే.వీరభద్రరావు, మరో ఉపాధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, పబ్లిసిటీ సెక్రెటరీ పి.మాధురి, హెచ్ డబ్ల్యూ ఓ పి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ స్టడీ టూర్‌లో జిల్లా ప్రజా ప్రతినిధులు

- న్యూఢిల్లీ స్టడీ టూర్‌లో జెట్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు
- నామ నిర్దేశకత్వంలో ఈ నెల 8 వరకు విజ్ఞాన విహార యాత్ర
- పలు చారిత్రక ప్రదేశాల సందర్శన
- ప్రజా ప్రతినిధులకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఆతిధ్యం



**న్యూఢిల్లీ / ఖమ్మం / హైదరాబాద్ జూలై 05 :** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు ఖమ్మం, పాలేరు, మధిర నియోజక వర్గాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ జెట్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు స్టడీ టూర్‌లో భాగంగా మంగళ వారం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారంతా నామ నాగేశ్వరరావు గౌరవ ఆతిద్యాన్ని స్వీకరించారు. వీరంతా నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వంలో ఈ నెల 8వ తేదీ వరకు జరిగే విజ్ఞాన విహార యాత్రలో భాగంగా న్యూఢిల్లీలో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, విజ్ఞానాన్ని సము పార్జించనున్నారు. అక్షరధామం, ఇండియా గేట్, పార్లమెంట్ భవనం, ఆగ్రా లోని తాజ్ మహల్, తదితర చారిత్రక ప్రదేశాలను సందర్శించి ,విజ్ఞానాన్ని గడిస్తారు. ఈ విజ్ఞాన విహార యాత్రలో కూసుమంచి జెట్పీటీసీ ఇంటూరి బేబి, ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఎంపీపీ బెల్లం ఉమా, ఖమ్మం రూరల్ జెట్పీటీసీ యండపల్లి వరప్రసాద్, యం డపల్లి సింధు, నేలకొండపల్లి జెట్పీటీసీ మరి కంటి ధనలక్ష్మీ, మరికంటి రేనుబాబు, రఘునా ధపాలెం జెట్పీటీసీ మాలోత్ ప్రియాంక , మాలో త్ రాజా , చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , చింతకాని జెట్పీటీసీ పర సగాని తిరుపతి కిషోర్ , మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, ముదిగొండ జెట్పీటీసీ పసుపులేటి దుర్గ, పసుపులేటి వెంకటేశ్వర్లు, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, ఎర్రుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివ రావు, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, తిరుమలాయ పాలెం మండల పార్టీ అధ్యక్షులు బాశబోయిన వీరన్న, ఖమ్మం రూరల్ మండలం నుంచి గూడ సంజీవ్ రెడ్డి ఉన్నారు.

**ఎంపీ నామ ఔదార్యం..:** నామ నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నాటి నుంచి జిల్లాకు చెందిన వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను తదితరులను పెద్ద ఎత్తున న్యూఢిల్లీ తీసికెళ్ళి , వారికి పలు చారిత్రక ప్రదేశాలను సొంత ఖర్చుతో చూపించి, విజ్ఞానం కలిగించడం విశేషం. ఏ నాయకుడుకు రాని వినూత్న ఆలోచన ఇది. ఇప్పటి వరకు వేలాది మందిని న్యూఢిల్లీ తీసికెళ్లిన చరిత్ర నామాది. ఎంపీ నామ సొంత ఖర్చుతో విజ్ఞాన విహార యాత్ర ఏర్పాటు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి, ఎంపీ నామ నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# రైతాంగ సమస్యలపై పోరుకు సిద్ధం

- 10న తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా సమస్యల పరిష్కారానికై రైతులు కదం తొక్కాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు

**నేలకొండపల్లి:** మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై తెలంగాణ రైతు సంఘం పోరుకు సిద్ధమైంది. ఈనెల 10వ తేదీన స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వేలాదిమంది రైతులతో ధర్నా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగా బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారం చేపడితే లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వాగ్దానం ఐదేళ్లు గడుస్తున్న అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పండించిన పంట ఉత్పత్తులు అకాల వర్షంతో తడిసి నష్టపోయిన పరిహారాన్ని అందిస్తామని చెప్పి నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ధరణి సమస్యలతో రైతాంగం తమ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. స్థానిక మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించి ఆరు నెలలు దాటిన యాజమాన్యం వారు బిల్లులు చెల్లించకపోవడంతో వ్యవసాయ పెట్టుబడులకు చేతిలో డబ్బులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు రుణమాఫీ అమలు చేయాలని, అర్హులైన రైతులందరికీ పాస్ పుస్తకాలు అందించాలని, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులను అరికట్టాలని, యాంత్రికరణలో భాగంగా ట్రాక్టర్లు అనుబంధ పరికరాలు, స్ప్రేయర్లు సబ్సిడీపై అందించాలని, సమగ్ర పంటల బీమా పథకం రైతు వారీగా సర్వే నెంబర్ల వారీగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి చేపట్టిన ధర్నా విజయవంతం కోసం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, సహాయ కార్యదర్శి రాయల రవి, ఆలగడప అంజయ్య, మారుతి కొండలరావు, సిరికొండ నాగేశ్వరరావు, శీలం అప్పారావు, బండి రామ్మూర్తి, తేజవతి కిరణ్, దుగ్గి నరసింహారావు, దండా సైదారావు, చావా రామయ్య, తెల్లమేకలు శేషబాబు, ఎస్.కె మహిమూద్, అమరనేని బిక్షం తదితరులు పాల్గొన్నారు.





కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని

# ఉన్నతంగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, జూలై 5:** జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. అమెరికా లోని ఓహియో యూనివర్సిటీ లో ఎంఎస్ అడ్మిషన్ పొందిన కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురానికి చెందిన నాగళ్ల శివను టిటిడిసి సమావేశ మందిరంలో కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నతనంలోనే అమ్మను కోల్పోయిన శివ, మరో పెళ్లితో నాన్న దూరం కావడంతో శివ, అతని చెల్లి ఉమ ల బాధ్యతను వృద్దాప్యంలో ఉన్న తాతా, అమ్మమ్మలు తీసుకోగా, వారు 2019 లో కరోనా తో కాలం చేశారన్నారు. సామినేని ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సహకారంతో రవి సామినేని చేయూత ఇచ్చి, ధైర్యం చెప్పగా, శివ అమెరికా లో ఎంఎస్ స్థాయికి ఎదిగాదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం నగర పాలక సంస్థ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్నారై ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి అర్జున్ రావు, బత్తుల సుధాకర్ తదితరులు ఉన్నారు.



ఈనెల 9న బ్రహ్మ గర్జన సభను

# జయప్రదం చేయండి

- బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కన్వీనర్ వనం కృష్ణవేణి

**నేలకొండపల్లి:** ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే మానవ హక్కుల పరిరక్షణ, అర్చకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బ్రహ్మ గర్జన సభను జయప్రదం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ వనం కృష్ణవేణి పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లి పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరోహిత్యం, అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించి పేద బ్రాహ్మణులకు పెన్షన్, డబల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం చేపట్టిన బ్రహ్మగర్జన సభకు ప్రతి ఒక్క బ్రాహ్మణ కుటుంబం, కుటుంబ సమేతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రహ్మ గర్జన ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ గాయత్రి, బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఇంగువ రామకృష్ణశర్మ, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కాండూరి ఆదిత్య, సరస్వతి కుమార్, శ్రీధర్ , పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, పురాణం దివాకర్ శర్మ, నాగమూర్తి, తుంగతుర్తి కోటేశ్వరరావు, చల్లా హరనాథ్ బాబు, కాండూరి నర్సింహచార్యులు తుపురాణి మదుసూదనచార్యులు పాల్గొన్నారు.





## వెటర్నిటీ శాఖ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో

# న్యూ హౌజింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో బుధవారం వేటర్నిటీ శాఖ ఫోరమ్ అధ్యక, కార్యదర్శులు జీవన్ బాబు,సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన న్యూ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యత్వ నమోదును టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్. అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్ సాగర్ లు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన షేక్.అఫ్జల్ హసన్ పెద్ద ఎత్తున 109 మందికి న్యూ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో సభ్యత్వాన్ని అందజేశారు.సభ్యత్వం తీసుకున్న వారిలో 20 ఏళ్ల సర్వీస్ పైబడిన ఉద్యోగులు కూడా ఉండటం విశేషం.పాత సొసైటీలో సభ్యత్వం ఉండి, ప్లాట్లు రానివారు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ ద్వారా సదరు పాత సొసైటీలో ఉన్న సభ్యత్వాన్ని రద్దు చేస్తూ,కొత్త సొసైటీలో సభ్యత్వం కావాలని తీసుకోవటం గమనార్హం.

ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెండేళ్ల సర్వీస్ పైబడి రెగ్యులరయిన ప్రతి ఉద్యోగికి కొత్త హౌసింగ్ సొసైటీ ద్వారా ఎటువంటి ఆర్ధిక లాభ పేక్ష లేకుండా జిల్లా మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్,టీఎన్జీవో కేంద్ర సంఘం



అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ల ద్వారా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి కొత్త జిల్లాలతో పాటు...ఖమ్మం జిల్లాకు ఇండ్ల స్థలాలు సాధించుకుంటామని తెలిపారు. కొత్త హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం కొరకు ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషం అన్నారు.పాత సొసైటీలో కేవలం ఒక అంకె కొరకు సభ్యత్వం ఇచ్చారని సభ్యులు తెలపడం బాధాకరం అన్నారు. అట్టి సొసైటీలో సభ్యులకు ఇండ్లస్థలాలు వస్తాయనే నమ్మకం లేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు.న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ద్వారానే ఇండ్ల స్థలాలు దక్కనున్నట్లు సభ్యులు ఆశాభావం వ్యక్తం చేసినట్లు చెప్పారు.పాత సొసైటీ మాజీ అధ్యక్షులు ప్లాట్ ల పేరుతో 3 లక్షలు తీసుకుని రెండు సంవత్సరాలు గడిచిన ఈ రోజు వరకు ప్లాట్ కేటాయించ లేదని వాపోయారు ..తమకు న్యాయం జరిగిలే చూడాలని జిల్లా ఆధ్యక్షులని కోరటం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,జిల్లా కోశాధికారి భాగం పవన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఇ.స్వప్న,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న,వేటర్నిటీ ఫోరమ్ జిల్లా బాద్యులు టి.వెంకటేశ్వర్లు,బుద్దా రామకృష్ణ, వై.శ్రీనివాసరావు, వెటర్నరీ శాఖా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సబ్ ప్లాన్ నిధులను

# ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు పెట్టాలి

■ బద్రు నాయక్ డిమాండ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సప్లై నిధులను వాడకుండా కేవ లం ఎస్సీ ఎస్టీ వర్గాల వారి కోసమే ఖర్చు పెట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ డిమాండ్ చేశారు . బుధవారం జిల్లా పరిషత్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట గిరిజన సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల 7576 వ సంవత్సరంలో ఈ ప్లాన్ తొలిసారిగా దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రవేశపెట్టగా 2013లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో దీనిని చట్టబద్ధం చేశారని తెలిపారు . అణిచివేత , ఆర్థిక దోపిడీ , సామాజిక వివక్షతలకు గురై సొంత ప్రదేశంలో పరాయివారుగా బతుకుతున్న ఎస్ సీ, ఎస్టీల సంక్షేమానికి ఈ సబ్ ప్లాన్ తీసుకొని రాగా , పాలకులు సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు వాడటంతో ఎస్సీ ఎస్టీ అభివృద్ధి నీరుగారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు . సబ్ ప్లాన్ తో పాటు మైదాన ప్రాంతాలలో ఐటిడిఏ కార్యాలయాలు , గిరిజన విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని, గిరిజన రిజర్వేషన్ల అంశాన్ని పరిష్కరించాలని కోరారు . గిరిజనేతరుల కోసం 1/70 చట్టాన్ని సవరణల పేరుతో తూట్లు పొడవడం తగదన్నారు . ఖమ్మం జిల్లాలో గల బయ్యారం ప్రాంతాల్లో స్టీలు ఫ్యాక్టరీను ఏర్పాటు చేసి స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శించకుండా వారి సమస్యల సాధనలో నిర్లక్ష్యాన్ని వహించకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ సీజన్లోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన రిజర్వేషన్ల అంశాన్ని త్వరితగతిన పరిశీలించాలని , తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు . లేనిపక్షంలో రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలోని బిజెపి , రాష్ట్రంలోనీ బీ ఆర్ఎస్ పాలక పార్టీలకు తగిన బుద్ధి చెప్పడమే కాకుండా రానున్న రోజులలో వీటి సాధనకు ఆందోళన కార్యక్రమాలు తలపెడతామని హెచ్చరించారు . తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంపా నాయక్ , జిల్లా కార్యదర్శి కోటేష్ నాయక్ , జిల్లా నాయకులు రాము నాయక్ , నెహ్రూ నాయక్ , కిషన్ నాయక్ , వీరన్న నాయక్ , లక్ష్మణ్ నాయక్ , చెన్నయ్య , కృష్ణ , విక్రమ్ , మదన్ , వినోద్ , మురళి తదితరులు పాల్గొనగా బహుజన సంఘాల నాయకులు షేక్ నజీమా , అబ్దుల్ రెహమాన్ , శ్రీనివాస చారి , జంగిపల్లి రవి , రావులపాటి వెంకటేశ్వర్లు , బండి రవి లు సంఘీభావం ప్రకటించారు .



## ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ పిల్లలకు

# ఫీజు రాయితీ ఇప్పించండి

■ జిల్లా విద్యాశాఖాధికారికి టియుడబ్ల్యూజే (ఐ.జె.యు) విన్నతి

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ ఇప్పించాలని కోరుతూ టి. యు. డబ్ల్యూ.జే ( ఐజేయు) జిల్లా శాఖ బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించింది .సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఖమ్మం నగరం పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేసే జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా డీ.ఈ.వోకు విన్నవించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన డి.ఇ.ఓ సోమశేఖర్ శర్మ రెండు రోజుల్లో సర్కులర్ జారీ చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు . జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన వారిలో టి. యు డబ్ల్యూ.జే (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యెగినాటి మాధవరావు ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం , నగర నాయకులు కళ్యాణ్, మేడి రమేష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అపరిష్కృత సమస్యలపై కదం తొక్కిన పెన్షనర్లు

## భారీ నిరసన ప్రదర్శన, ధర్నా



**నేలకొండపల్లి:** అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్లు కదం తొక్కారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేతబట్టి నేలకొండపల్లి పట్టణంలో భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్టిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపీచంద్, నెల్లూరి వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పెరిగిన ధరలతో ప్రభుత్వాలు ఇస్తున్న పెన్షన్ ఏమాత్రం సరిపోక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలని, ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ చెల్లించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కమ్యూటేషన్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్, గ్రాడ్యుటి, కరువుభత్యం ఏరియర్స్, పిఆర్సి ఏరియర్స్ గత ప్రభుత్వాలు చెల్లించినట్లు వాయిదాలలో కాకుండా ఏక మొత్తంలో నెల లోపే చెల్లించాలనిడి మాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ స్కీమ్ క్రింద అన్ని కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించాలని, రెండు లక్షల గరిష్ట పరిమితిని ఎత్తివేసి ఆయా జబ్బులకు ఎంత ఖర్చైతే అంత ప్రభుత్వమే భరించాలని, ఉద్యోగులు పెన్షనర్ల నుండి కాంట్రిబ్యూషన్ వ సూలు లేకుండా చూడాలన్నారు. 2018 వేతన స్కేల్ల గడువు జూన్ 30తో ముగుస్తున్నందున 2023 వేతన సవరణ కమిషన్ని సవరించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, వెంకట్ రామారావు, శివరాం ప్రసాద్, పాలేరు డివిజన్ అధ్యక్షులు ఏటుకూరి రామారావు, గౌరవాధ్యక్షులు వల్లంచెట్ల భాస్కరరావు, కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, మానుకొండ దుర్గారావు, దాసరి స్వామినాథం, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, పుసులూరి భాస్కర్ రావు, తోటరామయ్య, ఏలూరి సురేష్, చావా వీరశేఖరరావు, ఏలూరి హనుమంతరావు, నామవరపు పిచ్చయ్య, నున్న జనార్ధన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సంఘం మండల నాయకులు కళ్యాణ సుదర్శన్ రావు, రంగారావు సంఘీభావం తెలియజేశారు.